తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

మంగళవారం, జనవరి 20, 2026 | సంపుటి-2 సంచిక-31 పేజీలు-9

The Largest Readers Local Digital Daily


## ప్రజల సంరక్షణకే పోలీస్ వ్యవస్థ పనిచేస్తుంది

- చట్టపరంగా న్యాయం అందిస్తాం
- పైరవీలు వద్దు.. నేరుగా వచ్చి కలవండి
- పోలీసులపై పెరుగుతున్న విశ్వాసం
- ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ డీవీ.శ్రీనివాస రావు

3





# వెయ్యి పడకల ఆస్పత్రి అందుబాటులోకి తేవాలి

- జూన్ కల్లా సిద్ధం కావాలి..
- సిద్దిపేట లో ప్రభుత్వ ఆయుష్, హోమియో, యునాని వైద్య సేవలు
- 15 రోజుల్లో ప్రభుత్వ ఆయుష్ ఆసుపత్రి సేవలు అందుబాటులో కి తేవాలి
- నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి
- సకాలంలో మందుల సరఫరా ఉండాలి
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు
- సిద్దిపేట ప్రభుత్వ ఆయుష్ ఆసుపత్రి, సెంట్రల్ డ్రగ్ స్టోర్ లను పరిశీలన..

సిద్దిపేట లో గత ప్రభుత్వం లో 10 కోట్లతో నిర్మించి పూర్తి దశకు చేరుకున్న ఆయుష్, యునాని, హోమియో ఆసుపత్రి సేవలను వచ్చే 15 రోజుల్లో అందుబాటులో కి తేవాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.. సిద్దిపేట లో నిర్మించిన ప్రభుత్వ ఆయుష్ ఆసుపత్రి ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సందర్శించారు.. మిగులు పనులు, అవసరమైన పనుల పై ఉన్నత అధికారుల తో ఫోన్ లో మాట్లాడారు, వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపుల్ సెక్రటరీ క్రిస్టియన, టిజీఎం ఐ డిసి ఎం డి ఫణిందర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ శశి ధర్, ఈఈ రవీందర్ రెడ్డి లతో మాట్లాడారు.. ఆయుష్ ఆసుపత్రి కి సంబందించిన అన్ని సేవలు అందుబాటులో కి తేవాలని చెప్పారు.. ఫర్నిచర్, ఇతర మౌలిక వసతులు వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు..

- సిద్దిపేట, సిరి న్యూస్

4



3

## ఆగమైన ఆరు గ్యారెంటీలు

- ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి





## శాస్త్రీయ ఆవిష్కరణలతో అభివృద్ధి

- కొత్త భవిష్యత్తు వైపు పయనిస్తున్న భారత్
- దేశ అభివృద్ధికి సాంకేతికతే వెన్నుదన్ను
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

2



3

# రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బీఆర్ఎస్

- అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతున్న మెదక్
- ఆరు నెలల్లో మెదక్ రూపు రేఖలు మారుస్తాం
- వచ్చే ఎన్నికల్లో మీరే ఓట్లు వేసే విదంగా అభివృద్ధి చేస్తాం
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
- మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యం
- అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం
- రూ 200కోట్ల తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

మెదక్ పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారనీ మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు విమర్శించారు. సోమవారం మెదక్ పట్టణంలోని జికెఆర్ గార్డెన్స్ లో రూ 90 లక్షల వడ్డీలేని రుణాలను మహిళా సంఘాలకు అందజేశారు. అనం తరం ఇందిరమ్మ చీరలను పంపిణి చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ లో మహిళల ను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా రేవంత్ సర్కార్ పనిచేస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో మెదక్ దూసుకుపోతుందన్నారు. ఆరు నెలల్లో మెదక్ రూపు రేఖలు మారుస్తామన్నారు.

మెదక్ ప్రతినిధి, జనవరి 19 (సిరి న్యూస్)

# శాస్త్రీయ ఆవిష్కరణలతో అభివృద్ధి

- కొత్త భవిష్యత్తు వైపు పయనిస్తున్న భారత్
- దేశ అభివృద్ధికి సాంకేతికతే వెన్నుదన్ను
- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య





**రామచంద్రపురం, సిరిన్యూస్** :నేటి విద్యార్థులు తమ ఆవిష్కరణలు, సృజనాత్మక ఆలోచనలతో భవిష్యత్‌లో దేశ అభివృద్ధికి దోహదపడే రేపటి శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. రామచంద్రపురం మండలం కొల్లూరు గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్ లో ఏర్పాటు చేసిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన-2026 ను శనివారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య , టీజీఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి, ఎస్సీఈఆర్‌టీ డైరెక్టర్ రమేష్, విఐటిఎం డైరెక్టర్ సాదు భాస్కర్, విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ తరహా వైజ్ఞానిక ప్రదర్శనలనునిర్వహిస్తున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్ర దేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థులు తమ రాష్ట్రాలకు ప్రతినిధ్యం వహిస్తూ పాల్గొనడం గర్వకారణ మన్నారు. ప్రతి విద్యార్థి తన విజ్ఞానం, ఆలోచనలతో దేశ భవిష్యత్తును నిర్మించే ప్రతినిధిగా ఎదగాలని ఆకాంక్షించారు. సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు ప్రదర్శిస్తున్న పలు శాస్త్రీయ ప్రయోగాలు వారి సృజనాత్మకతకు నిదర్శనమని తెలిపారు. నేటి పిల్లలు ప్రశ్నించే మనస్తత్వంతో శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. భారతదేశ అభివృద్ధిలో శాస్త్రీయ ఆవిష్కరణల పాత్ర అత్యంత కీలకమని, భవిష్యత్ భారత్ శాస్త్రసాంకేతికత ఆధారంగా ముందుకు సాగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్-2047' విజన్ లో శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. నుభవాత్మక విద్య ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని, ఇది కేవలం పాఠశాలలకే కాకుండా పాలిటెక్నిక్ కళాశాలలు, ఐటీఐలు, అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ల వరకు విస్తరించాలన్నారు. ఈ తరహా సైన్స్ ఫెయిర్లు విద్యార్థుల్లో నేర్చుకునే తపనను పెంపొందిస్తాయని తెలిపారు. ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి విద్యార్థి ప్రతి ఎగ్జిబిట్‌ను పరిశీలించి, నేర్చుకుని, అనుభవం పొందాలని సూచించారు. నేటి విద్యార్థులు చేస్తున్న చిన్న చిన్న ఆవిష్కరణలే రేపటి భారతదేశానికి మార్గనిర్దేశం చేసే గొప్ప శాస్త్రవేత్తలను తీర్చిదిద్దుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీజీఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు వైజ్ఞానికంగా ముందంజలో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్ని వసతులతో కూడిన విద్యా సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దేశ అభివృద్ధికి సాంకేతికతే వెన్నుదన్నుగా నిలుస్తుందని, విద్యార్థులు శాస్త్రీయ నైపుణ్యాలు పెంపొందించుకుని మరింత ఎదగాలని సూచించారు. విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ మాట్లాడుతూ, ఎస్సీఆర్టీ, విఐటిఎం, విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం సహకారంతో ఈ వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో ఇండివిడ్యువల్, గ్రూప్, టీచర్లకు సంబంధించిన 199 ఎగ్జిబిట్లు, అలాగే 24 ఎన్‌జీఓల సైన్స్ స్టాళ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 400 మందికి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొంటుండగా, ప్రతిరోజూ సుమారు 4 వేల మంది పాఠశాల విద్యార్థులు ఈ ప్రదర్శనను వీక్షించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అంతకుముందు వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, కార్పొరేటర్ పుష్ప నగేష్, అడిషనల్ కలెక్టర్ పాండు, గాడియం స్కూల్ ప్రిన్సిపల్ కీర్తి రెడ్డి, సీఈఓ రామకృష్ణారెడ్డి, విద్యాశాఖ ఆర్జేడీలు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, జూరీ సభ్యులు, డీఈఓ వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్దారెడ్డి, గైడ్ టీచర్లు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాశాఖ అధికారులు, ఎంఈఓలు పాల్గొన్నారు.



# పల్లె పాలనపై పట్టు సాధించాలి

- నిష్పక్షపాతంగా గ్రామాల్లో పని చేయాలి
- పల్లెలో సుపరిపాలన దిశగా అడుగులు
- గ్రామాల్లోని సర్పంచులు గ్రూప్ రాజకీయాలకు దూరంగా ఉండాలి
- పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృధి చేయాలి
- గ్రామం అంటేనే స్వచ్ఛమైన వాతావరణం
- గ్రామ స్థాయిలో రాజకీయ పార్టీలకు అతీతంగా మంచి చెడుల న్యాయ నిర్ణేత సర్పంచ్ లే
- వార్డులలో ఓటు వేసిన వారిని.. ఓటు వేయని వారిని ప్రభుత్వ పథకాల్లో సమాన స్థాయిలో చూడాలి
- కుల ,మత ,జాతి రాగద్వేశాల కు అతీతంగా పని చేయాలి
- బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ,కుల నిర్మూలన,మూఢనమ్మకాల నిర్మూలనలో సర్పంచ్ లదే కీలక పాత్ర
- నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్, జనవరి 19(సిరిన్యూస్):** సర్పంచుల పని తీరుపైనే రాష్ట్రంలో గ్రామాలకు గుర్తింపు వస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.సోమవారం మెదక్ పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ..ఈ శిక్షణ కార్యక్రమం మొదటి రోజు పాపన్నపేట, నార్సింగి, మెదక్ , హవేలీఘనాపూర్ మండలాలోని దాదాపు 100 మంది సర్పంచులకు 5 రోజులపాటు శిక్షణ కార్యక్రమం జరుగుతుందని,ఈ శిక్షణ కార్యక్రమం లో సర్పంచులు పంచాయతీ చట్టాలపై పూర్తి అవగాహన చేసుకోవాలన్నారు. పంచాయతీ రాజ్ చట్టం లోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి పథకాలు వంటి,విపత్తుల సమయం లో సర్పంచ్ ల పాత్ర, డిజిటల్ సైన్, ఆదర్శ గ్రామపంచాయతీల నిర్మాణం తదితర అంశాలపై సర్పంచ్‌ల బాధ్యతలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, పంచాయతీ రాజ్ చట్టం లోని ప్రతీ అంశాన్ని సర్పంచ్ లు అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్య, వైద్యం నిరుపేదలకు అందేలా సర్పంచ్ లు కృషి చేయాలన్నారు. మానవత్వ కోణంలో పని చేయాలనీ సూచిస్తూ డిజిటల్ గవర్ననెన్స్ కు దోహద పడాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, మోరల్ స్కిల్స్,తదితర అంశాల పైన కూడా సర్పంచ్ లకు అవగాహన ఉండాలన్నారు. గ్రామాల్లోని సర్పంచు లు గ్రూప్ రాజకీయాలకు అతీతంగా పనిచేయాలన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృధి చేయాలనీ,నిరుపేదల అభివృద్ధి సర్పంచులతోనే సాధ్యం అవుతుందని,గ్రామం అంటేనే స్వచ్ఛమైన వాతావరణం అని వివరించారు.గ్రామ స్థాయిలో రాజకీయ పార్టీలకు అతీతంగా మంచి-చెడుల న్యాయ నిర్ణేత సర్పంచ్ దే అని అన్నారు. వార్డులలో ఓటు వేసిన వారిని...ఓటు వేయని వారిని ప్రభుత్వ పథకాల్లో సమాన స్థాయిలో చూడాలన్నారు. కుల ,మత ,జాతి రాగద్వేశాలు ఉండొద్దు అని,బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ,కుల ర్మూలన,మూఢనమ్మకాల నిర్మూలనలో సర్పంచ్ లదే కీలక పాత్ర అని స్పష్టం చేశారు. వివిధ శాఖల తో సమన్వయం చేసుకొని, రోడ్డు నిర్మాణాలు ఇతర గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో పోటీ పడాలన్నారు.గ్రామాల్లో ఎన్నికలు రాజకీయ పార్టీల గుర్తులమీద కావని స్వతంత్రంగా గుర్తులు కేటాయిపు ద్వారా జ రగడం గ్రామాల్లో రాజకీయాలు ,గ్రూప్ తగాదాలు లేకుండా చూడటమే చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి,సామాజిక అభివృద్ధి సాధించేలా చూడాలన్నారు. గ్రామాల్లో మరుగు దొడ్లు ఉపయోగించాలన్నారు. మరుగు దొడ్లు లేకపోతే కట్టించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు చెత్త సేకరణ,పిచ్చి మొక్కల తొలగింపు,వర్షాకాలంలో నీటి నిల్వ తొలగింపు,సీజనల్ అంటూ వ్యాధుల రాకుండా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలన్ని సర్పంచులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అడిషనల్ కమిషనర్ పి రవీందర్, డి పి వో యాదయ్య, జెడ్పి సీఈఓ ఎల్లయ్య డిఆర్డిఓ శ్రీనివాసరావు, మాస్టర్ ట్రైనర్లు డి ఎల్ పి వో సురేష్, సాయిబాబా, ఎం పి డి ఓ లు చిన్న రెడ్డి, షాజీవోద్దీన్,తిరుపతి రెడ్డి,మోజామ్, మహిపాల్ రెడ్డి, ముజీబ్, సర్పంచ్లు ,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బీఆర్ఎస్

- అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతున్న మెదక్
- ఆరు నెలల్లో మెదక్ రూపు రేఖలు మారుస్తాం
- వచ్చే ఎన్నికల్లో మీరే ఓట్లు వేసే విదంగా అభివృద్ధి చేస్తాం
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
- మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యం
- అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం
- రూ 200కోట్ల తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు



**మెదక్ ప్రతినిధి, జనవరి 19 (సిరి న్యూస్)** మెదక్ పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారనీ మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు విమర్శించారు. సోమవారం మెదక్ పట్టణంలోని జికెఆర్ గార్డెన్స్ లో రూ 90 లక్షల వడ్డీలేని రుణాలను మహిళా సంఘాలకు అందజేశారు. అనంతరం ఇందిరమ్మ చీరలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ లో మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా రేవంత్ సర్కార్ పనిచేస్తుందన్నారు.అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో మెదక్ దూసుకుపోతుందన్నారు. ఆరు నెలల్లో మెదక్ రూపు రేఖలు మారుస్తామన్నారు. అధికారంలోకి వచ్చినా రెండేళ్ల లో రూ 140కోట్ల తో అభివృద్ధి పనులు చేశామని, మరో రూ 100 కోట్ల అభివృద్ధి నిధులు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఆరు నెలల్లో పనులు చేసి చూపిస్తామన్నారు. తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల్లో చేసి చూపిస్తామన్నారు. బిఆర్ఎస్ నేతలు ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి మభ్య పెట్టారని ఆరోపించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మరోసారి మోసం చేస్తుందుకు వస్తున్నారని, వారి మోసాలకు లొంగకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. పేదలందరికి సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. పదేళ్లలో ఇళ్ళు లేని పేదలకు ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేరని, తాము అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తున్నామన్నారు. బిఆర్ఎస్ సర్కార్ విద్య, వైద్యాన్ని సర్వనాశనం చేశారని ఆరోపించారు. అత్యాధునిక హంగులతో రామాయంపేట లో రూ 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నామన్నారు.తెలంగాణ లో ప్రసిద్ధి గాంచిన ఏడుపాయలకు రూ 30 కోట్లు, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మెదక్ చర్చి కి రూ 33 కోట్లను సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చారని, పనులు కూడా జరుగుతున్నాయన్నారు. తమ అభివృద్ధి చూసి వచ్చే ఎన్నికల్లో తాము అడగకుండానే ఓట్లు వేస్తారన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మెప్మా పిడి హన్మంత్ రెడ్డి, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ సునీత పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ కాంగ్రెస్ నేతలు తోడుపునూరి శివ రామకృష్ణ, దుర్గాప్రసాద్,బొద్దుల కృష్ణ లింగం, వసంత్ రాజ్,గోదల సాయి, నిఖిల్, అంజాద్, దయా సాగర్, ఉమర్, పోచేందర్, జ్యోతి,గోదల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో 11మంది లబ్దిదారులకు సుమారు రూ 5 లక్షల విలువ సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పేదల వైద్యం కోసం ఎంతైనా ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం పట్టణ మందుగుల గంగాధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ కాంగ్రెస్ నేతలు తోడుపునూరి శివ రామకృష్ణ, దుర్గాప్రసాద్,బొద్దుల కృష్ణ లింగం, వసంత్ రాజ్,గోదల సాయి, నిఖిల్, అంజాద్, దయా సాగర్, ఉమర్,హరిత నర్సింగ్ రావ్, గాడి రమేష్, గూడూరి ఆంజనేయులు గౌడ్, పోచేందర్,జ్యోతి,గోదల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.







# ఆగమైన ఆరు గ్యారెంటీలు

- ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**నర్సాపూర్ జనవరి 19 (సిరి న్యూస్) :** మున్సిపల్ ఎన్నికలు రిజర్వేషన్లు ఖరారు కావడంతో బీ ఆర్ ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం 4 వ రోజు జోరుగా సాగింది సోమవారం పట్టణంలో 02,12వ వార్డులో ఎమ్మెల్యే సునీతా రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ప్రజలను మోసం చేసి గద్దె ఎక్కిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారెంటీలను మర్చిపోయిందని కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను ప్రజలకు చూపిస్తూ కాంగ్రెస్ చేసిన మోసాలను స్థానికులకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. మహిళలకు రూ.2500, వికలాంగులకు రూ.6000 పెన్షన్, మహిళలకు ద్విచక్ర వాహనాల నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12000 ఇవ్వకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఎన్నికలలో కాంగ్రెస్ నాయకులు ఓట్ల కోసం వచ్చిన వారిని హామీలు నెరవేర్చకుండా ఓట్ల అడిగితే నిలదీయాలని అన్నారు ఈ ప్రచారంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల సంరక్షణకే పోలీస్ వ్యవస్థ పనిచేస్తుంది

- ఎస్పీ డీవీ.శ్రీనివాస రావు

**మెదక్, జనవరి 19(సిరిన్యూస్) :** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు,వివాదాలు, పోలీసు సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, గారికి నేరుగా వివరించారు. ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని,వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ఇన్స్పెక్టర్లకు తగిన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని కేసుల విషయంలో సంబంధిత ఎస్హెచ్ఓలతో ఫోన్‌లో మాట్లాడి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. పోలీస్ వ్యవస్థ పూర్తిగా ప్రజల కోసమేనని, ఎవరి జోక్యం లేకుండా నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని పిలుపునిచ్చారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరిగిందని ఎస్పీ పేర్కొన్నారు.






# వెయ్యి పడకల ఆస్పత్రి అందుబాటులోకి తేవాలి

- జూన్ కల్లా సిద్ధం కావాలి..
- సిద్దిపేట లో ప్రభుత్వ ఆయుష్, హోమియో, యునాని వైద్య సేవలు
- 15 రోజుల్లో ప్రభుత్వ ఆయుష్ ఆసుపత్రి సేవలు అందుబాటులో కి తేవాలి
- నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి
- సకాలంలో మందుల సరఫరా ఉండాలి
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు
- సిద్దిపేట ప్రభుత్వ ఆయుష్ ఆసుపత్రి, సెంట్రల్ డ్రగ్ స్టోర్ లను పరిశీలన..








**సిద్దిపేట, సిరి న్యూస్:** సిద్దిపేట లో గత ప్రభుత్వం లో 10 కోట్లతో నిర్మించి పూర్తి దశకు చేరుకున్న ఆయుష్, యునాని, హోమియో ఆసుపత్రి సేవలను వచ్చే 15 రోజుల్లో అందుబాటులో కి తేవాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.. సిద్దిపేట లో నిర్మించిన ప్రభుత్వ ఆయుష్ ఆసుపత్రి ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సందర్శించారు.. మిగులు పనులు, అవసరమైన పనుల పై ఉన్నత అధికారుల తో ఫోన్ లో మాట్లాడారు, వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపుల్ సెక్రటరీ క్రిస్టియన, టిజీఎం ఐ డిసి ఎం డి ఫణిందర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ శశి ధర్, ఈఈ రవీందర్ రెడ్డి లతో మాట్లాడారు.. ఆయుష్ ఆసుపత్రి కి సంబందించిన అన్ని సేవలు అందుబాటులో కి తేవాలని చెప్పారు.. ఫర్నిచర్, ఇతర మౌలిక వసతులు వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు.. ఆయుష్, యునాని, హోమియో కి సంబందించిన వైద్యులను, థెరఫిస్ట్ లను అందుబాటులో కి తెచ్చి ప్రజల కు సేవలు అందించాలాని కోరారు.. అదే విదంగా నిర్మాణం లో ఉన్న వెయ్యి పడకల ఆసుపత్రి పనులు ముమ్మరంగా చేపట్టాలని సూచించారు, జూన్ నెలలో ప్రజలకు వెయ్యి పడకల ఆసుపత్రి ని అందుబాటులోకి తెచ్చి వైద్య సేవలు అందించాలన్నారు. వెయ్యి పడకల ఆసుపత్రి పూర్తి అవుతే ఎం ఆర్ ఐ స్కాన్, క్యాత్ లాబ్, క్యాన్సర్ సేవలు అందుబాటులో రానున్నాయని హైదరాబాద్ వెళ్లే పరిస్థితి ఉండదని పనులు వేగవంతం గా పూర్తి చేయాలని చెప్పారు.. కరీంనగర్ రోడ్డు అసంపూర్తిగా ఉన్న నర్సింగ్ కళాశాల పనులు వెంటనే ప్రారంబించాలని, శాశ్వత భవనం లేక విద్యార్థుల ఇబ్బందులు పడుతున్నారని రెండు సంవత్సరాల పనులు జరగడం లేదని పనులు వేగవంతం చేసి జూన్ లో కళాశాల ను అందుబాటులో కి తేవాలని చెప్పారు.. ఆయుష్ ఆసుపత్రి పక్కన గల సెంట్రల్ డ్రగ్ స్టోర్ ని సందర్శించారు..ప్రభుత్వ ఆసుపత్రి ల్లో మందుల సరఫరా పై అడిగి తెల్సు కున్నారు.







# పుల్లూరు నరసింహ స్వామి గొప్ప మహిమాన్వాహితం

▪ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట, సిరి న్యూస్:** సిద్దిపేటలోని పుల్లూరు గ్రామంలో వెలసియున్న శ్రీ స్వయంభు లక్ష్మి నృసింహ స్వామి ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు దర్శించుకున్నారు. పుల్లూరు బండ జాతర ఘనంగా జరుగుతుందన్నారు. మాఘా అమావాస్య తో బండ పై ఉన్న గుండం లో పవిత్ర స్నానాలతో ప్రారంభం అయి.... నేడు గోపాల కాలువలు స్వామి సేవా జరుగుతుందన్నారు. రేపు కల్యాణ మహోత్సవం జరగనుందని.. ఇలా మూడు రోజుల పాటు అద్భుతం గా ఆధ్యాత్మిక వైభవంగా జాతర జరుగుతుందన్నారు. పుల్లూరు నరసింహ స్వామి గొప్ప మహిమాన్వాహితం అని.. పాత రోజుల్లో భక్తులు ఇక్కడి కి వచ్చి దర్శించు కొని కోరికలు కోరితే అవి నెరవేరుతాయని నానుండి ఉండేదన్నారు. పుల్లూరు బండ వేలాది భక్తుల దర్శనం తో పునీతం అయిందని.. పుల్లూరు పై కేసీఆర్ కి ఎంతో ప్రేమ ఉంటుందన్నారు. పుల్లూరు నారసింహ క్షేత్రాన్ని సుమారు 5కోట్లతో పలు అభివృద్ధి చేశాం అన్నారు. పుల్లూరు బండ స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం చాలా గొప్పదని ఇక్కడ నరసింహ స్వామి స్వయంగా వెలిశాడన్నారు. ఈ జాతర పల్లె సంస్కృతి.. సంప్రదాయంలకు నిలవు టద్దం అన్నారు. బండ పైకి వాహనాలు వెళ్లడం కోసం 35 లక్ష ల రూపాయల తో సీసీ రోడ్డు నిర్మించడం జరిగిందన్నారు. 35 లక్షల టీటీడీ నిధులతో దేవాలయాన్ని పునరుద్దరింప చేశామన్నారు. 10 లక్షల రూపాయల తో దేవాలయం చుట్టూ షెడ్ నిర్మింప చేశామన్నారు. బండ పై మంచినీటి సమస్య ను శాశ్వతంగా దూరం చేయడం కోసం 80 లక్షల రూపాయల తో మిషన్ భగీరథ పథకం లో భాగంగా 1 లక్ష 20 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మంచినీటి ట్యాంకు ను నిర్మాణం చేశామన్నారు. 50 లక్షల రూపాయల తో బండపై కళ్యాణ మండపం నిర్మించామని.. సుమారు 20 లక్షల రూపాయల తో బండ పై సుడా పార్క్ ను ఏర్పాటు చేసి వచ్చే భక్తులకు ఆహ్లాదాన్ని ఇచ్చామన్నారు. మరో 10 లక్షల రూపాయల తో బండపై మినీ ట్యాంకు లు, పైప్ లైన్లు.. భక్తుల కోసం నల్లాలు ఏర్పాటు చేశామని చెప్పారు.. బండపైకి సీసీ రోడ్డు గుండా సుమారు 10 లక్షల రూపాయల తో విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేశామన్నారు. పుల్లూరు గ్రామ స్టేజీ వద్ద సుమారు 15 లక్షల రూపాయల తో దేవాలయ స్వాగత తోరణం కమాన్ ఏర్పాటు చేశామన్నారు. మరో 50 లక్షలు మంజూరు అయ్యాయ్ ఆ నిధుల తో అభివృద్ధి పనులు చేసుకుందాం. అన్నారు. అదేవిదంగా మరో కొన్ని ధర్మ సత్రాలకు టీటీడీ కి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. భవిష్యత్ లో మరిన్ని నిధులు కేటాయించి దేవాల యాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేస్తామన్నారు. వచ్చే జాతర నాటికి చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో ఆలయానికి ద్వజ స్థంభం, తిరుపతి నుండి వచ్చిన స్వామి మూల విరాట్ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా చేసుకుందాం అన్నారు. పుల్లూరు బండ క్షేత్రాన్ని పర్యాటకంగా ఆధ్యాత్మికంగా తీర్చి దిద్దుతామని.. సిద్దిపేట జిల్లా లో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో దాదాపు 80కోట్ల తో ఆలయాల అభివృద్ధి చేసుకున్నామన్నారు. శతాబ్దాల కాలం నాటి ఆలయాలకు దశాబ్ది కాలం లోనే పూర్వ వైభవాన్ని తెచ్చాము.. కెసిఆర్ యాదాద్రి ఆలయన్ని అద్భుతం గా నిర్మించి దేశంలో గొప్ప గా తీర్చిదిద్దాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రాష్ట్రం లో ఎన్నో దేవాలయాలు అభివృద్ధి చేసుకున్నాం.. జాతర కు వచ్చే భక్తులకు ఎంత తిప్పలు ఉండే ఒక బండి పోతే ఇంకో బండి పోక పొవు... నేనే ఎన్నో సార్లు ట్రాఫిక్ లో ఇరుక్కు పోయిన... రోడ్డు ను రెండు వరుసలుగా విస్తరణ చేశామన్నారు. పుల్లూరు గ్రామం నుండి.. బండ కింద నుండే రింగ్ రోడ్డు పోతుందని.. కాళేశ్వరం జాలాతో స్వామి పాదాలు కడుగుతా అని చెప్పాను.. స్వామి దయతో కాళేశ్వరం ప్రాజెక్టు తో పుల్లూరు బండ కింద నుండే స్వామి పాదాల చెంత నుండే రంగనాయక సాగర్ ద్వారా గోదావరి జలాలు పరవళ్లు తొక్కుతున్నాయి.. కాలం తో పని లేదు... ఎల్ల కాలం నీళ్లు వస్తనే ఉంటాయి.. గి కాలం లో నీళ్లు ఎప్పుడు అయినా చూసామా.. గత నాలుగు ఏళ్ల నుండి పుల్లూరు బండ కింద స్వామి పాదాల చెంత గోదావరి జలాలు తెచ్చాము.. ప్రభుత్వం ఉన్నప్పుడు అయినా ప్రభుత్వం లేనప్పుడు అయినా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేసింది... చేసేది మన బి ఆర్ ఎస్ పార్టీ నె. ప్రాంతం పచ్చగా, సస్యాశ్యామ లంగా విరాజిల్లుతుందన్నారు.











# భక్తి మార్గంతో ఆత్మజ్ఞానం

- డాక్టర్ సిద్ధేశ్వరానంద గిరి మహారాజ్
- ప్రారంభమైన రాజశ్యామల ఉత్సవాలు





**ఝరాసంగం జనవరి19 సిరి న్యూస్:** భక్తి సాధన ద్వారా అజ్ఞానం తొలగి ఆత్మ జ్ఞానం ప్రకాశిస్తుందని బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి మహామండ లేశ్వర్ శ్రీ శ్రీ శ్రీ 1008 సిద్ధేశ్వరానంద గిరి మహారాజ్ తెలిపారు. సోమవారం సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి క్రాస్‌రోడ్ వద్ద ఉన్న శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో రాజశ్యామల దేవి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, గోపూజ, మరకత లింగ పూజ, రుద్రాభిషేకం, లలితా సహస్రనామ పారాయణం, కుంకుమార్చనతో పాటు ప్రత్యేక దేవి పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. చండీ హోమాలు లోక కళ్యాణానికి తోడ్పడతాయని ఆయన వివరించారు. నవరాత్రులలో ప్రతిరోజూ నిర్వహించే పూజలు, పారాయణాలు, హోమాల ద్వారా మనలోని అజ్ఞానం తొలగి ఆత్మజ్ఞానం ప్రకాశిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణ ఉత్సవ కమిటీ సభ్యులు మటపతి వీరేశం, ఎం. రాజేశ్వర్, ఎం. బసవరాజ్, అశోక్, వైద్యనాథ్, ప్రభాకర్ తదితరులు పాల్గొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు.

# బ్లాక్ స్పాట్ల వద్ద పోలీసుల అరైవ్ కార్యక్రమం




**జహీరాబాద్ 19 జనవరి (సిరి న్యూస్):** పోలీస్ అరైవు కార్యక్రమంలో భాగంగా నాలుగుగోవ రోజు జహీరాబాద్ పట్టన పోలిసులు జహీరాబాద్ టౌన్ పరిధిలో గత 3 సంవత్సరాలలో జరిగిన రోడ్డు ప్రమాదాల ను దృష్టీలో పెట్టుకోని ,ఎక్కడ ఎక్కువా జరుగుతున్నాయో అట్టి ప్రదేశాన్ని బ్లాక్ స్పాట్ గా గుర్తించి , ఈరోజు తేదీ 19/01/2025 నాడు మధ్యానం 12గంటలకు జహీరాబాద్ డి ఎస్ పి అధ్వర్యం లో , జహీరాబాద్ పట్టణం సర్కిల్ ఇన్స్పెక్టర్ జహీరాబాద్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బంది తో కలిసి జహీరాబాద్ మై ఫీల్ వద్దా ,వాహన దారులాకు మరియు గతం లో జరిగిన రోడ్డు ప్రమాదాలలో బాధిత కుటుంబ సభ్యులతో కలిసి రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తు,హెల్మెట్ ధరించకపోవడం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ రూట్ డ్రైవింగ్ మరియు సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటివి మరణాలకు ప్రధాన కారణమవుతున్నాయని మరియు రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయని, కేవలం ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా 90 శాతం ప్రమాదాలను నివారించవచ్చని తెలియాజేసినారు.



# నూతన పాలకవర్గంతో మొదటి గ్రామసభ నిర్వహణ

**గజ్వేల్ జనవరి 19(సిరి న్యూస్):** అందరి సహకారంతో తిమ్మారెడ్డిపల్లి గ్రామం అభివృద్ధి చేస్తానని గ్రామ సర్పంచ్ కొయ్యాడ వెంకటేశం అన్నారు.సోమవారం తిమ్మారెడ్డి పల్లి పంచాయతీ కార్యదర్శి మల్లారెడ్డి ఆద్వర్యంలో నూతన పాలకవర్గం తో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తో ప్రజలు తమ వార్డు సమస్యలగు విద్యుత్తు, పారిశుద్ధ, వీధిదీపాలు, కోతులు, ఉపాధిహామీ,ఊరికి బస్సు సౌకర్యం, అర్ధాంతరంగా ఆగిన విలేజ్ ఫంక్షన్ హాల్, ఇందిరమ్మ ఇళ్లులు,కొత్త రేషన్ కార్డులు, రైతులు పొలాలకు వెళ్ళడానికి కొండపాక దారి వరకు సర్వీస్ రోడ్డు ఇంకా మరికొన్ని సమస్యలను సర్పంచ్ ముందరకు తెచ్చారు అనంతరం చెప్పిన ప్రతి సమస్యకు ఆ సమస్యపై ఆక్కడే ఉన్న అధికారులతో మాట్లాడారు, ఇంకా కొన్ని సమస్యలకు ఉన్నంతధికారులతో మాట్లాడి తొందర్లోనే పరిష్కరిస్తానని మీ అందరి సహకారంతో గ్రామం అభివృద్ధికి కృషి చేస్తానని గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా నా దృష్టికి తిసుకొచ్చి సమస్య



పరిష్కారం చేసుకోవాలిని సర్పంచ్ కోరారు. అనంతరం ఇందిరమ్మ చీరలు రానివారికి పంపిణీ చేయడం జరిగింది ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు పలు శాఖలా ఉన్నత అధికారులు,గ్రామ అధికారులు అంగన్వాడీ,వైద్య సిబ్బంది ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేట మున్సిపాలిటీని బీజేపీ కైవసం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు

**సదాశివపేట. జనవరి 19. (సిరిన్యూస్):** బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు ఆధ్వర్యంలో సదాశివపేట పట్టణ శాఖ పురపాలక సంఘం ఎన్నికల సన్నాహక సమావేశం స్థానిక ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డులవారిగా పోటీచేయ దలుచుకొన్న వారినుంచి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ అన్ని వార్డుల్లో పోటీ చేస్తుందని ఈ సారి బీజేపీ పార్టీ మున్సిపాలిటీ కైవసం చేసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ కోవూరు సంగమేశ్వర్, రాష్ట్ర నాయకులు తోట చంద్రశేఖర్ మరియు బచ్చునాగోని శ్రీశైలం యాదవ్, బీజేపీ పట్టణ మాజీ అధ్యక్షులు కే.శ్రీనివాస్, పొచారం రాములు జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డీ, రాష్ట్ర యువ నాయకులు నరేన్, సతీష్, శ్రీకాంత్రాజ్ ,పురాణసింగ్, సంగమేష్, నవీన్, రాజేష్,శివ కుమార్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.





# అక్రమ మట్టి రవాణా..

- టిప్పర్ (లారీ) స్వాధీనం...

**హత్నూర, జనవరి 19,(సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గుడ్లమాచనూర్ గ్రామం లో అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ లారీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మట్టి రవాణా జరుగుతున్నట్లు గమనించిన హత్నూర ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి లారీని తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో సరైన అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నట్లు గుర్తించడంతో టిప్పర్ లారీని అదుపులోకి తీసుకొని , లారీ డ్రైవర్ నుంచి రవాణాకు సంబంధించిన పత్రాలు అడగగా ఎటువంటి అనుమతులు చూపించలేకపోయినట్లు తెలిపారు. దీంతో అక్రమంగా తరలిస్తున్న మట్టి లారీని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి, తహసీల్దార్‌కు పూర్తి వివరాలు రాసినట్లు తెలిపారు. తాసిల్దార్ ఆదేశాల మేరకు అక్రమ మట్టి రవాణా చేసిన లారీకి 5 వేలు , మరో ట్రాక్టర్కు 5 వేలు చొప్పున జరిమానా విధించినట్లు అదనపు తహసిల్దార్ వివరించారు. స్థానికులు తెలుపుతూ రెడ్డి పాలెం గ్రామ శివారులో నుండి రాత్రి , పగలు అనక అక్రమ మట్టి త్రవ్వి లారీల, ట్రాక్టర్ ల ద్వారా తరలిస్తున్నారని తెలిపారు . ఇలా మట్టి నీ అక్రమంగా తరలిస్తున్న వాటిపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.



## బీఆర్ఎస్ పార్టీ బాకీ కార్డులు విస్తృతంగా

# ప్రతి ఇంటికి చేరవేయాలి

- బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల అబ్జర్వర్, మఠం బిక్షపతి

**సదాశివపేట. జనవరి 19. (సిరి న్యూస్):** సదాశివపేట పట్టణంలో నిర్వహించిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం కి ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని, ప్రజలకు కనీస అవసరాలు కూడా తీర్చడం లేదని మహిళలకు నాలుగు నెలల పెన్షన్ డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ చేయకుండా ఏదైతే ఐదు లక్షలు ఇస్తామని మాట ఇచ్చారు అది కూడా మర్చిపోయారని, వికలాంగులకు 6000 పెన్షన్ ఇస్తానని ఇప్పటివరకు ఇవ్వలేదని అన్నారు. ఉచిత బస్సు వల్ల మహిళలు చాలా ఇబ్బందులు గురి అవుతున్నారని ఆటో కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందని,రానున్న రోజుల్లో బిఆర్ఎస్ ప్రజల మద్దతుతో ఎన్నికల్లో ఘన విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. కార్యకర్తలకు పార్టీ అందించిన బాకీ కార్డుని ప్రతి ఇంటికి చేరవేయాలని ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు సమాధానం చెప్పమని అడగటం వాళ్ళ బాధ్యత అని, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఇచ్చిన మాట ప్రకారం ఒక తులం బంగారం ప్రతి ఆడబిడ్డకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చిల మల్లన్న , పట్టణ ప్రధాన కార్యదర్శి పిలిగుండ్ల వీరేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ శివరాజ్ పాటిల్ ,వైస్ చైర్మన్ చింతా గోపాల్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడూరి రమేష్,మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సుధీర్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు కోదూరు అంజయ్య, చిక్కుల మల్లేశం, రామ్ శెట్టి, అక్బర్ హుస్సేన్ , మున్సిపల్ మాజీ కౌన్సిల్ సభ్యులు సాతాని శ్రీశైలం, ఇంద్రమోహన్ గౌడ్, చౌదరి ప్రకాష్, విద్యాసాగర్ రెడ్డి, మహమ్మద్ నసీరుద్దీన్, సమీ, శ్రీనివాస్ నాయక్, ఇంద్ర మోహన్ గౌడ్, కళిం పటేల్, సత్యనారాయణ గౌడ్, పెద్ద గౌడ్, యువత అధ్యక్షులు నాని, ఎస్సీ సెల్ అధ్యక్షులు డప్పు నర్సింలు, మైనారిటీ అధ్యక్షులు కామీలెన్సర్, నాగుల విజయ్ కుమార్, బరాడి శివ, విద్యార్థి విభాగం అధ్యక్షులు రోషన్ పటేల్ ,అనుబంధ సంస్థ అధ్యక్షులు బిఆర్ఎస్ కౌన్సిలర్ టికెట్ ఆశిస్తున్న ఆశావాహులు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.






# నేడు కాళ్ళకల్లో గ్యార్వి ఉత్సవాలు

- ప్రముఖులకు ఆహ్వాన పత్రికలు



**మనోహరాబాద్, జనవరి 19. సిరి న్యూస్ :** నేడు మండలంలోని కాళ్ళకల్ గ్రామంలో ముస్లింలకు అత్యంత పవిత్రమైన గ్యార్వి పండుగ ఉత్సవాలను కషీర్, దర్గా వద్ద నిర్వహిస్తున్నట్లు మైనార్టీ కమిటీ అధ్యక్షులు దూదేకుల గులాం తెలిపారు. ఈ పండుగ ఉత్సవాలకు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హనుమంతరావు, చిటుకుల మహిపాల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ నవ్య నాగరాజు గౌడ్, ఉప సర్పంచ్ ప్రవీణ్ ముదిరాజ్ లతోపాటు వార్డు సభ్యులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, గ్రామ పెద్దలకు ఆహ్వాన పత్రాలు అందజేసినట్లు గులాం తెలిపారు.

# కాలకల్ సర్పంచ్ కు అధికారుల సన్మానం



**మనోహరాబాద్, జనవరి 19. సిరి న్యూస్ :** మండలంలోని కాలకల్ గ్రామ సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్ ను అధికారులు ఘనంగా సన్మానించారు. సోమవారం మనోహరాబాద్ లోని రైతు వేదికలో మండల సర్పంచ్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కాలకల్ సర్పంచ్ నవ్య నాగరాజు గౌడ్ ను తూప్రాన్ ఆర్డిఓ జయచంద్రారెడ్డి, తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రవీందర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జోష్ణ దేవి లు ఆమెను శాలువలతో ఘనంగా సన్మానించారు.



## రాజన్న సిరిసిల్ల జోన్‌ను

# చార్మినార్ జోన్‌లో కలపాలి

- కలపాలని తూప్రాన్ ఆర్ డి ఓ కు వినతిపత్రం ఇచ్చిన రెవెన్యూ అధికారులు

**తూప్రాన్ జనవరి 19 సిరి న్యూస్:** రాజన్న సిరిసిల్ల జోన్ ను చార్మినార్ జోన్ లో కలపాలని రెవెన్యూ ఉద్యోగులు తూప్రాన్ ఆర్ డి ఓ జయచంద్రారెడ్డి కి సోమవారం రోజు వినతిపత్రం అందజేశారు. జిల్లాల పునర్ వ్యవస్థీకరణలో భాగంగా జోనల్ వ్యవస్థ తో మెదక్ జిల్లాకు చాలా అన్యాయం జరుగుతుందని హైదరాబాద్ కమిషనరేట్ లో తీసుకోకుండా రాజన్న సిరిసిల్ల జోన్ లో కలపడంతో మెదక్ జిల్లా ఉద్యోగ నియామకాలు ప్రమోషన్లను నష్టపోతున్నామని జోనల్ మల్టీ జోనల్ వ్యవస్థ వల్ల జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులం ప్రమో షన్ల విషయంలో పోస్టింగ్ల విషయంలో చాలా నష్టం జరుగుతుందని ఆర్ డి ఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్లు నర్సిం లు లక్ష్మణరావు నాగరాజు లక్ష్మి కళ ప్రభు సిబ్బంది పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాను

# చార్మినార్ జోన్ లో కలపాలి

- ఎమ్మార్వో సహదేవుకు మండల ప్రజలు వినతి పత్రం అందజేశారు



**చిలిపిచేడ్ జనవరి 19 సిరి న్యూస్ :** మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలని డిమాండ్ చేస్తూ చిలిపిచేడ్ మండల ప్రజలు మండల ఎమ్మార్వో సహదేవ్, కు ఎంపీడీవో ప్రశాంత్, కు వినతిపత్రం సమర్పించారు. రాజధాని హైదరాబాద్ ఆనుకొని ఉన్న జిల్లాలను తీసుకెళ్లి రాజన్న సిరిసిల్ల జోన్లో కలిపేయడంతో తీవ్రంగా నష్టపోతున్నామని మండల ప్రజలు వాపోతున్నారు. విద్య ఉద్యోగ ప్రమోషన్ల విషయంలో తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొన్నటిదాకా బిఆర్ఎస్ ప్రభుత్వం తమ డిమాండ్ తొక్కి పెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వమైన స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సునీల్ చౌహాన్,వ్యవసాయ అధికారి రాజేశ్వర్ గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి కృష్ణ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పాండరీ, రామకృష్ణయ్య, లింగా గౌడ్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టుకు ఢీకొని యువకుడు మృతి

**చిలిపిచేడ్ జనవరి 19 సిరి న్యూస్ :** మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండలం శీలంపల్లి గ్రామానికి చెందిన ఎరుకల వెంకటేశం 30 మాఘ అమావాస్య సందర్భంగా తన అక్క దగ్గరకు కాదిలాబాద్ వెళ్ళాడు. తిరిగి బైక్ పై గ్రామానికి వస్తుండగా టేక్మాల్ సమీపంలో రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు అదుపుతప్పి ఢీకొని అక్కడికక్కడే ఆదివారం మృతి చెందాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.సోమవారం సాయంత్రం వెంకటేశం అంత్య క్రియలు జరిగాయి.



# బీజేపీ ప్రభుత్వ వినాశకర విధానాలపై ఐక్యంగా పోరాడుదాం

- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు



**మెదక్ ప్రతినిధి:జనవరి 19(సిరి న్యూస్) :** కేంద్ర ప్రభుత్వ వినాశకర విధానాలపై కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాడాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పిలుపునిచ్చారు. జనవరి 19న కార్మిక, కర్షక ఐక్యత దినోత్సవం సందర్భంగా మెదక్ లోని పోస్ట్ ఆఫీస్ వద్ద సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన బహిరంగ సభలో చుక్క రాములు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ 1982 జనవరి 19న కార్మిక, కర్షక ఐక్యతపై సంయుక్త పోరాటానికి పిలుపునివ్వగా పోలీసుల కాల్పుల్లో రైతులు మరణించారన్నారు. నాటినుండి నేటి వరకు ప్రతి సంవత్సరం జనవరి 19న కార్మిక, కర్షక మైత్రి ఐక్యత దినంగా నిర్వహిస్తున్నామన్నారు. నేటి కేంద్ర ప్రభుత్వం కూడా కార్పొరేట్ల సేవల కోసం పేద కార్మికుల పేద రైతుల వ్యవసాయ కార్మికుల పొట్టలు కొడుతుందన్నారు. బిజెపి నాయకత్వంలోని మోడీ పాలనంతా కాకులను కొట్టి గద్దలకు వేసిన చందంగా ఉందన్నారు. దేశంలో కార్మిక వర్గం, రైతాంగం, వ్యవసాయ కూలీలు స్వాతంత్రానికి పూర్వం నుండి పోరాడి సాధించుకున్న చట్టాలన్నీ రద్దుచేసి కార్పొరేట్లకు అనుకూలంగా మారుస్తుందని దుయ్యబట్టారు. బ్రిటిష్ పాలన కంటే నిరంకుశంగా మోడీ పాలన సాగుతుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక వర్గం బతుకులను బానిసలుగా మార్చే కుట్రలు చేసిందన్నారు. 4 లేబర్ కోడ్స్ వలన కార్మికులు, ఉద్యోగులు సంఘాలు పెట్టుకునే హక్కు కోల్పోతున్నారన్నారు. లేబర్ కోడ్స్ లో స్కీం వర్కర్లు, అసంఘటిత రంగం కార్మికుల ప్రస్తావనే లేదన్నారు. ఇప్పటికే కొన్ని రంగాల కార్మికులకు బాసటగా ఉన్న లేబర్ వెల్ఫేర్ బోర్డులు ప్రస్తావనే లేబర్ కోడ్ లలో లేదన్నారు. కనీస వేతనం ఎలా నిర్ణయిస్తారో కూడా లేదన్నారు. ఇప్పటివరకు కార్మిక వర్గానికి బాసటగా ఉన్న చట్టాల స్థానంలో యాజమాన్యాలు లాభాలను పెంచుకునే విధంగా కార్మిక వర్గాన్ని బానిసత్వంలో నెట్టి వేసే విధంగా లేబర్ కోడ్స్ తెచ్చిందని తీవ్రంగా విమర్శించారు. దేశ కార్మిక వర్గం, వామపక్ష పార్టీలు అనేక పోరాటాల ద్వారా 2005లో పార్లమెంటులో చట్టం ద్వారా సాధించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం వి బి జి రామ్ జి పేరుతో పేరు మార్చి 125 రోజులు పని కల్పిస్తామని గొప్పలు చెప్తు రైతులను మోసం చేస్తుందన్నారు. చట్టం నుండి పథకంగా మార్చి కూలీల పొట్ట కొట్టే చర్యలకు కేంద్ర ప్రభుత్వం పూనుకుందని తీవ్రంగా మండిపడ్డారు. ఉపాధి హామీ చట్టం అమలు కోసం గతంలో 90 శాతం నిధులు కేంద్రం ఇస్తే, రాష్ట్రాలు 10శాతం వాటాలు భరించేవన్నారు. ప్రస్తుతం కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం భరించాలని మార్పు చేసి ఈ పథకం నుండి పేదలను దూరం చేసే కుట్ర చేసిందన్నారు. వర్షాకాలంలో గతంలో హరితహారం లాంటి పనులు చేయడం ద్వారా పని దొరికేదన్నారు. ప్రస్తుతం వర్షాకాలంలో 60 రోజులు పనులు చేయొద్దని మార్పు చేసి కూలీలను పనికి దూరం చేస్తుందని అసంతృప్తి వ్యక్తం చేశారు. విత్తన సవరణ బిల్లులను రూపొందించి పార్లమెంటు ముందు ప్రవేశ పెట్టి చిన్న, సన్నకారు రైతులు విత్తనాల కోసం కార్పొరేట్ కంపెనీలు నిర్ణయించిన ధరకే కొనుక్కునేలా మార్పులు చేస్తుందని అన్నారు. విద్యుత్ చట్ట సవరణ బిల్లు కూడా పార్లమెంట్ ఆమోదానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ బిల్లు చట్టం అయితే డిజిటల్ మీటర్ల వ్యవస్థ వచ్చి తెలంగాణలో రైతంగానికి ఉచిత విద్యుత్ మాయమవుతుందన్నారు. 2025 నవంబర్, డిసెంబర్ నెలలు కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు పొట్ట కొట్టే నెలలుగా మార్చిందన్నారు. 2025 నవంబర్ లో లేబర్ కోడ్స్ అమలు చేస్తే నవంబర్ 21న నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. డిసెంబర్ 18న విత్తన సవరణ, విద్యుత్ సవరణ బిల్లు పార్లమెంటు ముందు ప్రవేశపెట్టిందని విమర్శించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 12న కార్మిక వర్గం దేశ వ్యాపిత సమ్మెకు పిలుపునిచ్చిందన్నారు. దీనికి వ్యవసాయ కార్మికులు, రైతులు మద్దతుగా నిలవాలన్నారు. బహిరంగ సభకు సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ. మల్లేశం అధ్యక్షత వహించగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె. మల్లేశం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాగయ్య ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గౌరయ్య, నాగేందర్ రెడ్డి, సంతోష్, నాగరాజు, బస్వరాజు, బాబు, కవిత, షౌకత్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.



## పొగాకు వల్ల జరిగే నష్టాల గురించి అవగాహన కార్యక్రమం

- జిల్లా మానసిక వైద్యురాలు పి దుర్గా

**వెల్దుర్తి,జనవరి 19, (సిరి న్యూస్):** వెల్దుర్తి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పొగాకు వల్ల కలిగే అనర్థాల గురించి మెదక్ నుండి వచ్చిన మానసిక వైద్యులు పి.దుర్గ,అలాగే సామాజిక వేత్త సురేష్ కుమార్, అవగాహన కల్పించడం జరిగింది. పొగాకు ఉత్పత్తులైన బీడీలు, తంబాకు,సిగరెట్ ,జార్ద, గుట్కా పాన్ మసాలా గంజాయి లాంటి పదార్థాలు వాడకం ద్వారా ఎలాంటి రోగాలు సంభవిస్తాయో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో నికోటిన్ మత్తు పదార్థం ఉంటుందని దీని ద్వారా క్యాన్సర్ సంభవిస్తుందని విద్యార్థులకు పటం ద్వారా శరీర భాగాలకు క్యాన్సర్ ఎలా సంభవిస్తుందో అర్థవంతంగా వివరించడం జరిగింది. శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో విద్యార్థులకు వివరించారు. ఇంటి వద్ద ఆహారం తీసుకోవాలని, బయట జంక్ ఫుడ్ తినకూడదని తెలియజేశారు. వీటితోపాటుగా విద్యార్థులకు శరీరమే కాకుండా మాన సిక రోగాలు ఎలా సంభవిస్తాయో తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య, అర్చన, జయ సుధ, వెంకటస్వామి, నర్సింహా రెడ్డి, శ్రీనివాసరావు, అమూల్య, సునీత, నవనీత తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలకు హాజరు కాకపోతే మార్క్స్ మెమో లో ఫెయిల్ అని వస్తుంది

- జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్

**నార్సింగి, జనవరి 19 (సిరి న్యూస్) :** రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో భాగంగా నిర్వహించే ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ పరీక్షలకు విద్యార్థులు తప్పకుండా హాజరు కావాల్సి ఉంటుందని నార్సింగి లోని ప్రభుత్వం జూనియర్ కళాశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనవరి 21 న మొదటి సంవత్సర ఇంటర్ విద్యార్థులకు, 22 న ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, 24 న మొదటి సంవత్సర ఇంటర్ విద్యార్థులకు పర్యావరణ విద్య పరీక్ష ఉంటుందని, ఈ పరీక్షలకు విద్యార్థులు తప్పకుండా హాజరు కావాల్సి ఉంటుందని అన్నారు. ఈ ప్రాక్టికల్స్ పరీక్షలకు హాజరు కాకుండా వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణత సాధించినా "మార్క్స్ మెమో" లో "ఫెయిల్" అని వస్తుందన్న విషయాన్ని విద్యార్థులు వారి తల్లిదండ్రులు గమనించాలని, పరీక్షలకు తప్పకుండా హాజరు అయ్యేలా చూడాలని కోరారు. విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తు కోసం నిర్వహించనున్న ప్రాక్టికల్స్ పరీక్షలకు హాజరయి, మంచి మార్కులు సాధించాలని కలశాల ప్రధాన ఉపాధ్యాయుడు అన్నారు.



## మండల కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి
# మరింత కృషి చేస్తా

▪ మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్



**శివంపేట్ జనవరి 19 ( సిరి న్యూస్):** శివంపేట మండలంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమావేశం నిర్వహించడం జరిగింది ఇటి సమావేశానికి మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొనాలని చెప్పి మరియు మండలంలో పార్టీని బలోపేతం చేయడానికి కలిసికట్టుగా అందరు కూడా కృషి చేయాలని చెప్పి మాట్లాడడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్ , మన్సూర్ రమేష్ , అల్లిపూర్ శ్రీనివాస్ వెంకటరెడ్డి రాజిరెడ్డి ఇంద్రసేనారెడ్డి పాండియా నాయక్ యాదవ్ నరసింహ చారి కృష్ణ చిన్న వెంకటేష్ లింగోజిగూడ సత్య ప్రవీణ్ రమేష్ నాయక్ మాన్సింగ్ నాయక్ కన్య మహేష్ శ్రీకాంత్ రాజు వెంకటేష్ శంకర్ గౌడ్ అశోక్ కందికొండ అశోక్ రెడ్డి రాజశేఖర్ అంజిరెడ్డి నాగరాజు ప్రభాకర్ రెడ్డి ప్రహ్లాదచారి తిమ్మాపూర్ కృష్ణస్వామి నర్సింలు మల్లేష్ జగన్ రాజు నాయక్ సత్యనారాయణ నర్సింలు సత్యనారాయణ నర్సింలు వినోద్ దత్తు రాజు నాయక్ గణ నాయక్ మాన్సింగ్ శ్రీనివాస్ తదితరులు గ్రామ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాజేష్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరిక

• యువ నాయకులకు పార్టీలో గుర్తింపు ఆవుల రాజిరెడ్డి



**నర్సాపూర్ జనవరి 19 సిరి న్యూస్):** పట్టణానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు రాజేష్ రావు సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు,అభివృద్ధి, యువతకు ప్రాధాన్యత వంటి అంశాలకు ఆకర్షితులై యువ నాయకులు పార్టీలో చేరడం ఆనందకరమని. కాంగ్రెస్ పార్టీ లో యువతకు మంచి అవకాశాలు భవిష్యత్తు ఉంటుందని ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలి అన్నారు. రాజేష్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ విధానాలు, నాయకత్వంపై నమ్మకంతో పాటు ప్రజాసేవ చేయాలనే ఉద్దేశంతో పార్టీలో చేరినట్లు తెలిపారు. నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీని మరింత బలపరచేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సద్వినియోగం చేసుకోవాలి

• సర్పంచులకు విధివిధానాలపై ఆర్డిఓ అవగాహన



**మనోహరాబాద్, జనవరి 19. సిరి న్యూస్.:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ప్రత్యేక అధికారి, తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి సర్పంచ్ లకు సూచించారు. సోమవారం మనోహరాబాద్ లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సాధారణ సమావేశంలో మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్లకు విధివిధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో మౌలిక వసతుల ఏర్పాటుతోపాటు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, గ్రామంలో ఉన్న సమస్యలను దశలవారీగా తీర్చిదిద్దుకోవాలని ఆయన సూచించారు. ఇదిలా ఉండగా సి.ఎం. కప్ ఆటల పోటీల నిర్వహణ, ముందు ముందు జరిగే అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. ఈ సమావేశంలోఎంపిడిఓ రవిందర్, ఎంఇఓ వెంకటస్వామి, తాహశీల్దార్ ఆంజనేయులు, ఎంపిఓ శ్రీనివాస్ రెడ్డి, ఎఇ పిఆర్ మధు, ఎఇ ఆర్డబ్ల్యుఎస్ దివ్య, ఎఇ హౌసింగ్ రజిత, మెడికల్ అధికారి జ్యోత్స్న, కార్యాలయ సూపరింటెండెంట్ కృష్ణమూర్తి తోపాటు గ్రామ పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల జోన్ వద్దు చార్మినార్ జోన్ ముద్దు

• రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చుకోవాలి
• మెదక్ జిల్లాని చార్మినార్ జోన్ లోకి మార్చాలి
• PRTUTS ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్య నాయక్

**నర్సాపూర్ జనవరి 19 ( సిరి న్యూస్) :** జిల్లాల పునర్ వ్యవస్థీకరణలో భాగంగా జోనల్ వ్యవస్థ తో మెదక్ జిల్లాకు తీవ్ర నష్టం కలిగింది హైదరాబాద్ సమీపంలో ఉన్న మెదక్ జిల్లానీ,చార్మినార్ జోన్ కలపకుండా సిరిసిల్ల జోన్ లో కలపడంతో మెదక్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరుగుతుందని జిల్లాకు చెందిన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, నిరుద్యోగులకు,ముఖ్యంగా విద్యార్థినీ, విద్యార్థులకు నష్టం జరుగుతుందని మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలని సోమవారం PRTU TS ఆధ్వర్యంలో నర్సాపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు PRTU జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్య నాయక్ మాట్లాడుతూ ఉద్యోగ నియామకాలు, ప్రమోషన్లు జిల్లా అభివృద్ధిలో , పారిశ్రామికంగా మెదక్ జిల్లా నష్టపోయిందని ఇటీవల అనేక నియామకాలలో, ఉద్యోగాల భర్తీలో, ప్రమోషన్లలో జోనల్ , మల్టీ జోనల్ వ్యవస్థ వల్ల మెదక్ జిల్లా స్థానికత ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు, యువతి,యువకులకు నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం, నష్టం జరిగిందని జరిగిన నష్టాని పూరించాలంటే, మెదక్ జిల్లా ప్రజలకు మేలు కలగాలంటే, భవిష్యత్తు విద్యార్థినీ విద్యార్థులకు, న్యాయం జరగాలంటే జిల్లాని చార్మినార్ జోన్ లో చేర్చడం ఒక్కటే మార్గం.అని అన్నారు. అసెంబ్లీ ఎలక్షన్స్ సమయంలో, నర్సాపూర్ సభలో రేవంత్ రెడ్డి మెదక్ జిల్లాని చార్మినార్ జోన్ లో కలుపుతామని హామీ ఇవ్వడం జరిగింది.PRTUTS నర్సాపూర్ మండలం తరపున జోనల్ పునర్ వ్యవస్థీకరణలో కచ్చితంగా మెదక్ జిల్లాని, చార్మినార్ జోన్లో కలపాలని త్వరగా జోనల్ మార్పు కోసం కృషి చేసి జిల్లా ప్రజలకు మేలు చేసే ప్రయత్నం ప్రభుత్వం చేయాలనీ కోరారు.లేని యెడల జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థులు, ప్రజా సంఘాలు అన్ని వర్గాలతో జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పడి ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో PRTU TS నర్సాపూర్ మండల అధ్యక్షురాలు జ్యోతి, భీమ్లా నాయక్, రాష్ట్ర బాధ్యులు ప్రసన్నకుమార్, వీరేశం, మండల బాధ్యులు భీమ్లా, పంతులు నాయక్, కీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మో మళ్లీ పులులు వచ్చాయి

**తూప్రాన్ జనవరి 19 సిరి న్యూస్ :** తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి గ్రామ శివారులో సోమవారం రోజు మధ్యాహ్నం ఈసారి ఏకంగా రెండు చిరుతపులులు గుండు పైన సేద తీరడం గమనించిన స్థానికులు గతంలో కూడా చిరుతపులులు సంచరిస్తున్నాయని ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చినా కూడా ఏదో తూతూ మంత్రంగా అవగాహన సదస్సులని గ్రామంలో అడవిలోకి వెళ్లొద్దు ఒంటరిగా వెళ్లొద్దు అని సలహాలు ఇచ్చి వెళ్లారు కానీ చిరుతలను మాత్రం బంధించలేదని స్థానికులు వాపోతున్నారు పశువులకు మేకలకు బావుల వద్దకు వెళ్లే రైతులకు చాలా ఇబ్బందికరంగా మారుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు వెంటనే స్పందించి ఫారెస్ట్ అధికారులు బోన్లు ఏర్పాటు చేసి పులులను బంధించాలని కోరుతున్నారు.

## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

• జిల్లా పశు వైద్యాధికారి వెంకటయ్య

**చిలిపిచేడ్ జనవరి 19 సిరి న్యూస్ :** చిలిపిచేడ్ మండలం చిట్కుల్ గ్రామ రైతులు తమ పశువులకు వ్యాధి నిరోధక టీకాలు ( అమ్మోరు లేదా బొబ్బరోగం) తప్పనిసరిగా టీకాలు వేయించాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ ఎస్ వెంకటయ్య అన్నారు. సోమవారం చిలిపిచేడ్ మండల పరిధిలోని చిట్కుల్ గ్రామంలోని సర్పంచ్ తుపాకి రాములు, ఉప సర్పంచ్ అఖిల్ ఆధ్వర్యంలో పశువులకు గొంతు వాపు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువు అనారోగ్యానికి గురైన వెంటనే తమకు సమాచారం అందించాలని చెప్పారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో పశువులకు జీవాలకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందని చెప్పారు.మండల పశు వైద్యాధికారి డాక్టర్ వినోద్ కుమార్ ఎల్ఎస్ ఆకుల గట్టయ్య యాదయ్య గొర్రెల మేకల పెంపకదారులు రైతులు పాల్గొనడం జరిగింది. అధిక ప్రమాద లక్షణాలు ఊపిరితిత్తులలో దెబ్బలు ఏర్పడి నిమోనియా, శ్వాస ఇబ్బందులు, ఆహారం నీరు తీసుకోవడం నీరసం ఏర్పడటం వల్ల మరణాలు ఎక్కువగా జరుగుతాయి. ముఖ్యంగా గొర్రెల,మేకలలో చిన్న పిల్లల్లో గర్భవతులలో గర్భస్రావం కూడా జరుగుతుంది.

